


### హైకోర్టులో గుండెపోటుతో న్యాయవాది మృతి

**హైదరాబాద్, ఆగస్టు 7:** హైకోర్టులో విధుల్లో ఉన్న ఖమ్మం జిల్లా ఇల్లందుకు చెందిన న్యాయవాది, మాజీ స్పెషల్ జీపీ పర్సా అనంత నాగేశ్వర్ రావు(45) గురువారం గుండెపోటుతో మృతిచెందారు. మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో ఆయన న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, జడ్జిల సెక్యూరిటీ సిబ్బంది చూస్తుండగానే బెంచిపై ఓ పక్కకు ఒరిగిపోతూ ప్రాణాలు కోల్పోయారు.

TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## కాళేశ్వరం నివేదికపై బీఆర్ఎస్ న్యాయపోరాటం?

**- సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచన - ఢిల్లీ చేరుకున్న హరీశ్, వినోద్**

**హైదరాబాద్, సంగారెడ్డి, ఆగస్టు7**

కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికపై న్యాయపోరాటం చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఇందుకోసం సుప్రీం కోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్టు తెలిసింది. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ గురువారం హడావుడిగా ఢిల్లీ వెళ్లారు. కేసీఆర్ సూచనల ప్రకారం హరీశ్ న్యాయనిపుణులతో చర్చిస్తారని తెలిసింది. రైతు సమస్యలపై మెదక్‌లో గురువారం నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న హరీశ్.. ప్రసంగించకుండానే హుటాహుటిన ఎయిర్‌పోర్టుకు వెళ్లారు.అప్పటికే అక్కడ వేచి ఉన్న మాజీ ఎంపీ వినోద్, మరో ఇద్దరు న్యాయవాదులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. కాగా, కాళేశ్వరం నివేదిక అసెంబ్లీకి రాకుండా అడ్డుకునేందుకు ఉన్న అవకాశాలపై బీఆర్ఎస్ దృష్టి సారించినట్టు సమాచారం. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ రాజకీయ ప్రేరేపితంగా జరిగిందని బీఆర్ఎస్ భావిస్తున్నట్టు సమాచారం. అలాగే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన బనకచర్లను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తారని సమాచారం. ఈ అంశాలపై హరీశ్... సీనియర్ న్యాయవాదులతో గురువారం రాత్రి చర్చించినట్టు తెలిసింది.

సంపుటి : 1 | సంచిక : 362 | శుక్రవారం 8-08-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## ప్రజలకు కష్టాలు.. ప్రశ్నిస్తే కేసులు

**కాంగ్రెస్ సర్కార్ చేసిందేమీ లేదు: హరీశ్ రావు**



**నర్సాపూర్/మెదక్, ఆగస్టు 7**

అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు, ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై కేసులు తప్ప చేసిందేమీ లేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతున్నా.. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా.. కమీషన్లు దండుకోవడం, గత ప్రభుత్వంపై కమిషన్లు వేయడం పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎన్నో పనులు చేశామని, రేవంత్ సర్కార్ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేసీఆర్, కేటీఆర్‌తో పాటు తనను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు.

## ఆపరేషన్ సింధూర్ శాలువాతో ప్రధాని నరేంద్ర మోదీకి సన్మానం



**దుబ్బాక, సిరిసిల్ల, ఆగస్టు 7:** ఆపరేషన్ సింధూర్ డిజైన్‌తో నేసిన శాలువాను మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ప్రధాని మోదీకి బహూకరించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని పార్లమెంటు భవనంలో ప్రధాని మోదీని కలిసి అగ్గిపెట్టెలో అమిరిన శాలువాను బహూకరించారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడంలో భాగంగా దుబ్బాకను ప్రత్యేక హబ్‌గా గుర్తించాలని ఈ సందర్భంగా ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఈ శాలువాను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ నేశారు. చేనేత మగ్గంపై రెండు గ్రాముల గోల్డ్ జరీతో రెండు మీటర్ల పొడవు, 36 ఇంచుల వెడల్పుతో శాలువాను రూపొందించారు.



- ప్రయత్నాలన్నీ చేశాం.. రాష్ట్రపతే చొరవ తీసుకోవాలి
- జీవో ఇస్తే కోర్టుల్లో.. వాయిదా వేస్తే నిధులకు.. చిక్కు
- ముస్లింలను బూచిగా చూపి రిజర్వేషన్లు అడ్డుకునే కుట్ర
- చెట్టుకింద ప్లీడర్, గల్లీ లీడర్‌లా కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు
- పది రోజుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చారు
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్

# బీజేపీ, బీఆర్ఎస్సే అడ్డు

### బీసీ రిజర్వేషన్లకు అవి వ్యతిరేకం.. అపాయింట్మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై మోదీ, షా ఒత్తిడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలే అడ్డుపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ల పెంపునకు కనీస నైతిక మద్దతు తెలపకుండా బీఆర్ఎస్, రిజర్వేషన్లు 50 శాతానికి మించిపోతాయంటూ బీజేపీ బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని సీఎం మండిపడ్డారు. గురువారం ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కు పంపామని, ఆయన ఆమోదముద్ర వేయకుండా రాష్ట్రపతి పరిశీలనకు పంపారని తెలిపారు. ఆ బిల్లులను ఆమోదించాలని విన్నవించేందుకు తాము రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవడానికి పది రోజుల క్రితమే అవకాశం అడిగామన్నారు. తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా.. రాష్ట్రపతిని కలిశారని, వారిద్దరి ఒత్తిడితోనే తమకు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ లభించలేదని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు సాధించుకోవాలంటే మోదీని గద్దె దించడం ఒక్కటే మార్గమని చెప్పారు. బీజేపీది తొలి నుంచి బీసీ వ్యతిరేక వైఖరేనని రేవంత్‌రెడ్డి అన్నారు. మండల్ కమిషన్ సిఫారసుల అమలును అడ్డుకొనేందుకు బీజేపీ కమండల్ యాత్ర(రథయాత్ర)ను ప్రారంభించిందని చెప్పారు. మన్మోహన్ హయాంలో ఉన్నత కేంద్రీయ విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చినపుడు యూత్ ఫర్ ఈక్వేషన్ పేరుతో అడ్డుకొనే ప్రయత్నం చేసిందన్నారు. ప్రస్తుతం ముస్లింల సాకుతో బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటోందని ఆరోపించారు. 2017లో రాజస్థాన్‌లో అబ్దుల్ సత్తార్ అనే ముస్లిం వ్యక్తి ఓబీసీ కోటాలో ఐఏఎస్‌కు ఎంపికయ్యారని, 1971 నుంచి నూర్‌బాషా తదితరులకు బీసీ రిజర్వేషన్ల ఫలాలు అందాయని ప్రస్తావించారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చామని మోదీ ఒక ఇంటర్వ్యూలో స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. బీజేపీతో అంటకాగుతూ బీఆర్ఎస్ ఓబీసీ రిజర్వేషన్లకు శిఖండిలా అడ్డుపడుతోందని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు అన్ని ప్రయత్నాలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇక ముందు ఏం చేయాలనే దానిపై హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత రాజకీయ వ్యవహారాల కమిటీ(పీఏసీ)తో భేటీ అవుతామని చెప్పారు. మంత్రులు, పీఏసీతో చర్చించిన తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. "మూడు రోజులుగా ఢిల్లీలో అన్ని ప్రయత్నాలు చేశాం. మంత్రివర్గంతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరం ఢిల్లీలోనే ఉన్నాం. ధర్నాకు ఇండియా కూటమిలోని 100 మంది ఎంపీలు హాజరై మద్దతు తెలిపారు. పార్లమెంటులో చర్చకు వాయిదా తీర్మానాలు ఇస్తే ప్రభుత్వం తోసిపుచ్చుతోంది. రాష్ట్ర ప్రభుత్వ పరంగా చిత్తశుద్ధితో అన్ని మార్గాల్లో ప్రయత్నాలు చేశాం. కేంద్రం నుంచి ఏ మాత్రం సహకారం లభించడం లేదు. తక్షణమే ఆ బిల్లులను ఆమోదించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేస్తున్నా" అని ముఖ్యమంత్రి అన్నారు. శిబు సోరెన్ అంత్యక్రియలు, ఓ కేసులో జార్ఖండ్ వెళ్లాల్సి రావడం వల్లే రాహుల్ జంతర్ మంతర్ ధర్నాకు రాలేక పోయారని రేవంత్ వివరించారు. ఆయనకు బీసీల సమస్యపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే కుల సర్వే, బీసీ రిజర్వేషన్ల పెంపుపై తమ ప్రజెంటేషన్‌ను నాలుగు గంటలు సావధానంగా విన్నారని చెప్పారు. తెలంగాణ నమూనాను దేశమంతా తెలియజేసేందుకు తలకటోరా స్టేడియంలో జాతీయ స్థాయి సదస్సు పెట్టి వివరించారని గుర్తు చేశారు. రాహుల్ రాలేదని అంటున్న బీజేపీ నేతలు బీసీల కోసమైనా ధర్నా స్థలానికి రావొచ్చు కదా? అని ప్రశ్నించారు. పది రోజుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిన బీజేపీకి బీసీ రిజర్వేషన్లపై ఎందుకు మనసు రావడం లేదని అడిగారు. చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులోనే పూర్తి చేయొచ్చన్నారు.

## తెలంగాణ చేనేతకు దేశవ్యాప్తంగా గుర్తింపు

**పీపుల్స్‌ప్లాజాలో వస్త్ర ప్రదర్శనను ప్రారంభించి చేనేత కళాకారులను సత్కరించిన మంత్రి తుమ్మల**



**ఖైరతాబాద్, ఆగస్టు 7:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించి వారిని అభినందించారు. త్రిలింగ పట్టు చీరలను, తెలంగాణ అథెంటిక్ వీవ్స్ లోగోను ఆవిష్కరించి, కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కారాలకు ఎంపికైన కళాకారులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చేనేత రంగంలో తెలంగాణ దేశంలోనే ప్రత్యేక గుర్తింపును పొందిందని, కార్మికుల సంక్షేమం, జియోట్యాగింగ్, అభివృద్ధిలో తెలంగాణ మొదటిస్థానంలో ఉందని తెలిపారు. గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ చీరలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయన్నారు. జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. చేనేత కార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. నేతన్న పొదుపు కార్యక్రమం, నేతన్న భద్రత పథకంతో పాటు చేనేత రుణమాఫీ కోసం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 33 కోట్ల రూపాయల నిధులను విడుదల చేశామన్నారు.

# పకడ్బందీగా ఓట్ల చోరీ!

- ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై భారీగా అక్రమాలకు పాల్పడ్డాయి
- ఐదు రకాల అవకతవకలతో మోసం
- న్యాయవ్యవస్థ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలి: రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ఎన్నికల అవకతవకలపై అణుబాంబు ప్రయోగిస్తానని ఇటీవల ప్రకటించిన రాహుల్ గాంధీ.. దీనికి సంబంధించి గురువారం ఢిల్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్(పీపీటీ) ఇచ్చారు. కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ ఒక్కచోట పరిశీలిస్తేనే అనేక అక్రమాలు బయటపడ్డాయని చెప్పారు. దేశవ్యాప్తంగా చాలాచోట్ల ఇలా 'ఓట్ల చోరీ'కి పాల్పడి.. లోక్‌సభ స్థానాలను గెలుచుకున్నారని ఆరోపించారు. ఇవన్నీ బయటపడతాయనే తా ము ఎన్నిసార్లు అడిగినా ఎన్నికల సంఘం డిజిటల్ ఓటర్ల జాబితాలు, సీసీకెమెరా ఫుటేజీలు ఇవ్వకుండా ఆధారాలను నాశనం చేస్తోందని ఆరోపించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటకలో 16 లోక్‌సభ సీట్లు గెలుస్తామని తమ అంతర్గత సర్వేలో తేలిందని, కానీ 9 సీట్లే వచ్చాయని రాహుల్ చెప్పారు. తాము పక్కాగా గెలుస్తామనుకున్న స్థానాల్లో ఓటమితో సందేహం వచ్చి బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలో పరిశీలన జరిపామన్నారు. "బెంగళూరు సెంట్రల్‌లో బీజేపీ 32,707 ఓట్ల ఆధిక్యతతో గెలిచింది. కానీ ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్క మహదేవపురలో తప్ప మిగతా ఆరింటిలో కాంగ్రెస్‌కే ఆధిక్యం వచ్చింది. 82వేలకుపైగా మెజారిటీ కాంగ్రెస్‌కే ఉంది. ఒక్క మహదేవపురలో మాత్రం బీజేపీకి ఏకంగా 1,14,046 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. దీనిపై సందేహంతో లోతుగా పరిశీలన జరిపాం. అక్కడి 6.5 లక్షల ఓట్లలో 1,00,250 తప్పుడు ఓట్లు ఉన్నట్టు గుర్తించాం" అని రాహుల్ చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేసే ప్రక్రియలో ఎన్నికల కమిషన్ భాగమైందని రాహుల్ ఆరోపించారు. ఒక్క అసెంబ్లీ స్థానంలోనే ఇన్ని అక్రమాలు జరిగితే.. దేశమంతటా ఎంతగా అవకతవకలు చోటు చేసుకున్నాయో తెలిసిపోతోందని పేర్కొన్నారు.

## గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు అనుమతినివ్వండి


**కేంద్ర మంత్రి ఖట్టర్‌కు భట్టి విజ్ఞప్తి..**



**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** గ్రీన్ ఎనర్జీ కారిడార్ కింద తెలంగాణ ట్రాన్స్ కో ప్రతిపాదనలకు అనుమతినివ్వాలని కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ మూడో దశలో సౌర విద్యుత్తు సంస్థ తొలుత ఐదు జిల్లాల్లో 13.5 గిగావాట్ల సామర్థ్యం గల గ్రీన్ పవ ర్ జోన్లను గుర్తించిందని.. ఇప్పుడు వాటి సామర్థ్యం 8 జిల్లాల్లో 19 గిగావాట్లకు విస్తరించాలని నిర్ణయించామని చెప్పారు. ఇందుకు రూ.6,895 కోట్లతో అంచనా వ్యయాన్ని కేంద్ర విద్యుత్తు ప్రాధికార సంస్థకు సమర్పించామని భట్టి వివరించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ అభివృద్ధికి, గ్రిడ్ ఇంటిగ్రేషన్ వేగవంతం చేసేందుకు ఇది తోడ్పడుతుందని కేంద్రమంత్రికి తెలిపారు.

## తండ్రి కోసం కవిత న్యాయ పోరాటం!

**కాళేశ్వరం కమిషన్ నివేదికపై నిపుణులతో చర్చలు**



**హైదరాబాద్, ఆగస్టు 7 :** బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టేందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత న్యాయపోరాటానికి సన్నద్ధమవుతున్నట్టు తెలిసింది. కాళేశ్వరం కమిషన్ (పీసీ ఘోష్ కమిషన్) నివేదికపై రెండు రోజులుగా న్యాయనిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ గతంలో ఇందిరాపార్క్ వద్ద కవిత ధర్నా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు కమిషన్ నివేదిక పేరుతో కేసీఆర్‌ను బద్నాం చేసే కుట్రలను, రాజకీయ ప్రేరేపిత ఆరోపణలను తిప్పికొట్టడంలోనూ ముందే ఉండాలని ఆమె నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగానే దేశంలో ఇప్పటి వరకు వేసిన జ్యూడిషియల్ కమిషన్లు, వాటి నివేదికలు, ఆయా నివేదికలపై న్యాయస్థానాల్లో అప్పీళ్లు, వాటిపై న్యాయస్థానాలు వెలువరించిన తీర్పులపై చర్చించినట్లు తెలిసింది. అసెంబ్లీ, మండలిలో కమిషన్ నివేదికను ప్రవేశపెట్టిన తర్వాత న్యాయ పోరాటం చేయాలని నిర్ణయించారు.



# అధికారంలోకి వస్తాం.. లెక్కలు సరి చేస్తాం!

### బీసీ రిజర్వేషన్లపై రేవంత్‌రెడ్డిది డ్రామానే

### ఆయనకు కేసీఆర్ ఫోబియా: కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు 7 :** గత పదేళ్లలో రేషన్ కార్డులే ఇవ్వలేదంటూ కొందరు ఐఏఎసలు అబద్ధాలు చెబుతున్నారని, వారి హోదాకు రాజకీయాలు మాట్లాడడం తగదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లలో తాము అధికారంలోకి వస్తామని, అప్పుడు అందరి లెక్కలు సరి చేస్తామని హెచ్చరించారు. పోలీసులు సైతం అధికార పార్టీ నేతల ఆదేశాలు పాటిస్తూ.. బీఆర్ఎస్ శ్రేణులపై దౌర్జన్యానికి దిగుతున్నారని, కానీ.. ఇది ఎంతో కాలం నడవదన్నారు. తెలంగాణ భవన్‌లో గురువారం పరిగికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎసలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో రేవంత్‌రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొన్న కాంగ్రెస్.. ఇప్పుడు రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యాక ఇస్తామనడం విచిత్రంగా ఉందన్నారు. సీఎంకు కేసీఆర్ ఫోబియా పట్టుకొందని, ఆయన పేరు తీయకుండా ఉండలేని రుగ్మతతో బాధపడుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎసను వీడిన 10మంది ఎమ్మెల్యేలది దౌర్భాగ్యమని, వారు ఏపార్టీలో ఉన్నామో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలిచేందుకు అవినీతి డబ్బును కాంగ్రెస్ తేనుందని, జాగ్రత్తపడాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ అరాచకాలు తగ్గాలంటే.. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎసను గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ పదేళ్లపాలనలో తెలంగాణ అభివృద్ధిపై మాత్రమే దృష్టి సారించామని, పార్టీ కార్యకర్తలను పట్టించుకోలేదని పేర్కొన్న కేటీఆర్.. ఈ సారి అధికారంలోకి వచ్చాక కార్యకర్తలను అన్నివిధాలా అభివృద్ధి పథంలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉన్నంత కాలం గులాబీ కండువా ఉంటుందని, కాంగ్రెస్, బీజేపీని మట్టి కరిపించి మళ్లీ కేసీఆర్‌ను సీఎంను చేసుకుంటామని స్పష్టం చేశారు.

# అర్హులకు కొత్త పెన్షన్లు ఎప్పుడు

**-సదరం ఉన్నా ఉపయోగం లేదు - పెన్షన్ల కోసం వికలాంగులు,వృద్ధుల నిరీక్షణ**



**బయ్యారం,తోవ్వ,ఆగస్టు 7.**
మండలంలో కొత్త పెన్షన్ల కోసం అర్హులకు ఎదురు చూపులు తప్పడం లేదని కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో విడుదల చేసిన మేనిఫెస్టోలో రూ.రెండు వేలు నెలవారీ పింఛన్ తీసుకుంటున్న వారికి రూ.నాలుగు వేలు, దివ్యాంగుల పింఛన్ రూ.ఆరు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18నెలలు దాటినా కొత్త పెన్షన్ అమలు చెయ్యడం లేదని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెన్షన్ దరఖాస్తులు కుప్పలు, తెప్పలుగా పేరుకుపోయినట్లు తెలుస్తుందన్నారు.గత ఐదేళ్లుగా కొత్త పెన్షన్ శాంక్షన్ లేకపోవడంతో వేల సంఖ్యలో అర్హులు కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.జిల్లాలో ఇప్పటికే వైద్య శాఖ అధికారులు పదుల సంఖ్యలో సదరం క్యాంపులు నిర్వహించి,అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు మంజూరు చేశారని,సదరం సర్టిఫికెట్ ఉన్నా కొత్త పెన్షన్ అమలు కాకపోవడంతో దివ్యాంగులు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు.అక్కడి సూర్యుడు ఇక్కడ పొడిచినా పెన్షన్ పెంచి ఇస్తామని ప్రకటించడంలో అర్హులైన వారిలో ఆశలు రేపాయి. కానీ అధికారంలోకి వచ్చి 18నెలలు దాటినా పెన్షన్ పెంచలేదు.వృద్ధులు, ఒంటరివాళ్లు, దివ్యాంగులు, కల్లు గీత కార్మికులు, బోదకాలు ఉన్నవారు, డయాలసిస్ పేషంట్స్, బీడీ కార్మికులు, సింగిల్ ఉమెన్స్, హెచ్ఐవి పేషెంట్స్ తదితరులు కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూపులు తప్పడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హత కలిగిన వారందరికీ కొత్త పెన్షన్లను మంజూరు చెయ్యాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**ఏఎన్ఎంలు గ్రామ సిబ్బందితో కలిసి పర్యవేక్షణ చేయాలి,**

**వీధుల్లో నీటి గుంటలు ఉన్నచోట బ్లీచింగ్ చల్లాలి**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వీరాజిత**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి కురవి ఆగస్టు 7,**
ప్రస్తుత సీజన్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా ఉంచుతూ అవగాహన కల్పించాలని ఏఎన్ఎం లకు ఆశా లకు సూచించినట్లు కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ విరాజిత అన్నారు. గురువారం తొవ్వ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో అవేర్నెస్ ప్రోగ్రాం తో పాటు మెడికల్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే ఏఎన్ఎం, ఆశా లు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామాల్లో కలయ తిరుగుతూ నీటి గుంటలు ఉన్నచోట బ్లీచింగ్ చల్లాలని నీళ్ళు నిలిచిన చోట కూడా నీళ్లు నిలవకుండా చేసేందుకు గ్రామపంచాయతీ సిబ్బంది చొరవ తీసుకోవాలని తెలియజేసినట్లు ఆమె తెలిపారు. ప్రజలు నీళ్లను వేడి చేసుకుని తాగాలని జ్వరము తలనొప్పి ఒళ్ళు నొప్పులు ఉన్నచో వెంటనే డెంగ్యూ పరీక్షలు చేయించుకోవాలని ఆమె తెలిపారు. కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే శాంపుల్స్ తీసి పంపిస్తామని తెలిపారు. ఇప్పటికే మండలంలో పలు గ్రామాలలో వైద్య క్యాంపులు నిర్వహించామని పేర్కొన్నారు. ఈరోజు ఉప్పరగూడెం గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించామని తెలిపారు. ఈనెల 11 వ తారీకున కురవి, 12వ తేదీన కాంపల్లి, 14వ తేదీన సీరోలు, 18వ తేదీన నేరడ, 19వ తేదీన నేరడ, 21వ తేదీన కురవి, 25వ తేదీన కందికొండ గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సబ్ సెంటర్లు ఉన్నచోట హాస్పటల్లోనే క్యాంపు నిర్వహిస్తామని, లేని చోట గ్రామపంచాయతీ ఆఫీసుల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. ఆయా గ్రామ ప్రజలు క్యాంపులను స్వదినియోగం చేసుకోవాలని సూచించారు.

# మీనాక్షి నటరాజ్ ను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ బిజెపి కి లేదు

**అభివృద్ధి ఓర్వలేక నే విమర్**

**ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్**



**తొవ్వ,ఖానాపూర్, ఆగస్ట్ 07**
ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పై విమర్శలు చేయడం బీఆర్ఎస్. బిజెపి పార్టీ నాయకులకు లేదని లేనిపోనీ ఆరోపణలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించమని ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్ర ఖానాపూర్ నియోజకవర్గం లో పాదయాత్ర సక్సెస్ అవ్వడంతో బీఆర్ఎస్. బిజెపి. నాయకులకు పాదయాత్ర పై అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్నారన్నారు ఖానాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే వెడమ బుజ్జు పటేల్ చేస్తున్న అభివృద్ధి పనులు టిఆర్ఎస్ బిజెపికి కనిపించడం లేదని ఎద్దవా చేశారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. 18 నెలల కాలంలోనే పంట రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మరెన్నో పథకాలను దశలవారీగా హామీలను నెరవేరుస్తుందని అన్నారు

# వలిగొండ మెయిన్ రోడ్డుపై మోరీల మరమత్తులను వెంటనే చేపట్టాలి

**సిపిఎం డిమాండ్**



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: ఆగస్టు 7**
వలిగొండ పట్టణంలో పాత పోస్ట్ ఆఫీస్ వద్ద నిలిచిపోయిన ఆర్ అండ్ బి రోడ్డుపై గల మోరీ మరమ్మతులను వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహులు డిమాండ్ చేశారు గురువారం రోజున సిపిఎం వలిగొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మెయిన్ రోడ్డు పై పాత పోస్ట్ ఆఫీస్ వద్ద సగం తొవ్వి నిలిపివేసిన మోరి మరమత్తు పనులను పరిశీలించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ నరసింహ లు మాట్లాడుతూ ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన మోరీ పనులనువెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వలిగొండ పట్టణంలో శివ సాయి ఫంక్షన్ హాల్ కి వెళ్లే మార్గంలో ఒకటి, పాత పోస్ట్ ఆఫీస్ వద్ద మరో మోరీలను తవ్వినెలలు గడుస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కావడంలేదని దీంతో అనేకమంది ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారుల నిర్లక్ష్యం వీడి మోరీ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారంలో మండల స్థాయిలో ఉన్న అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే పట్టణంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, ఆలకుంట్ల నరసింహ,ధ్యాన బోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, ఆగస్టు,07:**
బుధరావుపేటగ్రామానికిచెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడుషేక్ తాహర్నియా గారి తండ్రి అయినషేక్ యాకువలి మరణించడం జరిగింది.వారి మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మరియు మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ మాజీ ఎంపిటీసీ షేక్ మౌలానా సీనియర్ నాయకుడు వేల్పుల లింగన్న గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్స్ యాకుబ్ పాషా మాజీ ఉపసర్పంచ్కాసమురళి చీమల సత్యం ఆకుల లక్ష్మణ్ బండి రాజు బోర లింగన్న పెద్దపెల్లి యాకన్న పల్లె మహేష్ లెస్కో జానీ రియాజ్ గఫూర్ షేక్ జహంగీర్ మాజీ వార్డ్ మెంబర్ షేక్ లతీఫ్ బాయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఢిల్లీలో బిసి ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం, తోవ్వ,ఆగస్టు 7.**
బిసి రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఢిల్లీ జంతర్ మంతర్ లో ధర్నా చేపట్టింది.ధర్నాలో భాగంగా మూడో రోజు బిసిల 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని రాష్ట్రపతి కి వినతిపత్రం అందించేందుకు ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,సోసైటీ మూల మధుకర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్,మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్నీ బీసీ సామాజిక వర్గాల భవిష్యత్ కొరకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని,ఈ బిల్లును ఆమోదించాలని రాష్ట్రవతిని కోరుతున్నమన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లును అమోదించే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ అంశాన్ని బిజెపి పట్టించుకోవడం లేదని బీసీ రిజర్వేషన్లకు బిజెపి పార్టీ వ్యతిరేకమనే విషయం అర్థమవుతుందని కోరం కనకయ్య అన్నారు.

## మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బిజెపి



**బయ్యారం,తోవ్వ,ఆగస్టు 7.**
బయ్యారం మండల కేంద్రంలోని 28 బూతులకుగాను మండల ఉపాధ్యక్షురాలు నద్దునూరి మంగమ్మ, 29 బూతులో ఓబిసి మండల అధ్యక్షులు కురియాల చంద్రయ్య మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.గ్రామాలలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడుతో కలిసి డోర్ స్టిక్కర్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల బిజెపి అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి,మహిళా సాధికారిత, రైతుల సంక్షేమం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పనులను వారికి ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

**రెండో విడుత గొర్రెల పంపకం**

## తక్షణమే అమలు చేయాలి

**GMPS చైర్మన్ చిందం జంగయ్య**



**తొవ్వ, ఇబ్రహీంపట్నం, ఆగస్టు 7**
గొర్రెల పంపకదారుల కోసం గతం ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రెండో విడత గొర్రెల పంపిణి కార్యక్రమంను నగదు రూపంలో చెల్లిస్తాం అని చెప్పి ప్రజల చేత ఓట్లు వేయించుకొని ఇప్పటి వరకు నగదు కానీ, యునిట్ రూపంలో కానీ ఇవ్వలేదని అధికారంలోకి వచ్చి 18 నెలలు అవ్వుతున్న అధికారం దాహం, కమిషన్ల మీద ఉన్న చింత ప్రజల, ప్రజా పాలన అని చెప్పుకునే పాలనా మీద గానీ లేదని , డైవర్షన్ పాలిటిక్స్ చేయడాం తప్పు తెలంగాణ ప్రజలకు వరిగింది లేదు రానున్న స్థానిక ఎన్నికలో ప్రజలు తగిన గుణారం చెప్పడానికి సంసిద్ధం ఉన్నారని ఆయన అన్నారు

# భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) మృతి చెందడం బీజేపీ పార్టీకి తీరని లోటు

## రాణా ప్రతాప్ రెడ్డి



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, ఆగస్టు,07:**
భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ చిన్న అనారోగ్య కారణం వల్ల మృతి చెందిన విషయం తెలిసి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి,పూలమాల వేసి,వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఘన నివాళ్లులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలియజే చారు.వారి వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు ,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , సీనియర్ నాయకులు కూనమళ్ల పృథ్వీరాజ్,వనపర్తి మల్లయ్య,శీలం సత్యనారాయణ,రవీందర్ రెడ్డి, కుంభం కోమలరెడ్డి,పొదిళ్లరామచందర్,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బానోత్ రమేష్, పట్టణ కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత,కాసులనాగేంద్రబాబు,వరంగంటి రాజకుమార్, తప్పేట్ల సతీష్, చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండర్ భూపేంద్ర కుమార్**

**- ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలపైఆయా శాఖలఉద్యోగులకు ఎన్ డి ఆర్ ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన**

**తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 07**
ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండర్ భూపేంద్ర కుమార్ కోరారు. గురువారం ఇన్చార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశానుసారం మండల ప్రత్యేక అధికారి జినుగా మరియన్న, మండలంలోని వావిలాల, ఆలేరు, రాజుల కొత్తపల్లి, రావిరాల, మదనతుర్తి మునిగల వీడు గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలతో పాటు లో లెవెల్ కాజ్ వే లను ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం, మండల టాస్కోర్స్ టీం తో కలిసి పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలోవిపత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భనలో ప్రమాద స్థాయిని అంచనా వేసి, భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు.. ఈ సందర్భంగా ప్రజలకు వరదలు, భూకంపాలు, అగ్నిప్రమా దాలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, అపాయాన్ని ఎలా నివారించాలి అనే విషయాలపై సంబంధిత శాఖల అధికారులుఅవగాహన కల్పించారు అదేవిధంగా. ఎమర్జెన్సీ సందర్భాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తీవ్ర పరిస్థితుల్లో తక్షణ చర్యలు తదితర అంశాలపై ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం వివరంగా సూచనలు అందించారు. అగ్నిమాపక అధికారి మోహన్ రావు



గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన చర్యలను సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చందా నరేష్, ఎం పి ఓ బానోత్ పద్మ, ఎన్టీఆర్ ఎఫ్ సభ్యుడు మురళి రాథోడ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శుల తోపాటు ఆయా శాఖల ఉద్యోగులు, ఆదర్శ కళాశాల విద్యార్థులు తదితరులున్నారు..

# గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై కేంద్ర బృందం తనిఖీ

**తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 07**
మండలంలోని మునిగల వీడు గ్రామంలో జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం లో చేపట్టిన పనులపై జాతీయ గ్రామీణ జీవనోపాధి సంస్థ(ఎన్ ఎల్ ఎం) బృందం బుధవారం తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా గ్రామంలోని స్వయం సహాయక సంఘాల పనితీరు, త్రాగునీరు, గొర్రెల పెంపకం, చెరువు కాలువల పూ డికతీత, పాఠశాలలో విద్యాబోధన, గ్రామపంచాయతీ నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు



చేసి పనుల ప్రగతిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఉపాధి హామీ పథకం పనులు రైతులకు అనుసంధానం చేయాలని, పని దినాలు పెంపు చేయాలని, పని ప్రదేశంలో వసతులు కల్పించాలని తనిఖీ బృందానికి తెలిపారు. కార్యక్రమంలో టీం లీడర్ రీసెర్చ్ ఆఫీసర్ డాక్టర్ డంబ రూథర్ గరడ అసిస్టెంట్ టీం లీడర్ అశ్విన్ గోపాల్, ఎంపీడీవో సింగారం కుమార్, ఎపిఎం మాధవి, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ పథకం ఉద్యోగులు సిబ్బంది తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్



**తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 07**
బీసీ రిజర్వేషన్లు 42% పెంపొందించాలనే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే ధర్నాలో పాల్గొన్న అనంతరం ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లను కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసందీక్షకు రావడం సంతోషించదగ్గ విషయమని తరలిన నేతలను అభినందించినట్లు తెలిపారు. కలిసిన వారిలో ఇనుగుర్తి, కేసముద్రం మండలాల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కూరెల్లి సతీష్, సీనియర్ నాయకులు బండారు దయాకర్,, బయ్యారం మండల అధ్యక్షులు ముసలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము, తోపాటు సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మహిళలకు షీ టీమ్స్ అండ! రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు, ఐపిఎస్

**తొవ్వ : 7 ఆగష్టు,ఎల్బీనగర్ ప్రతినిధి**
పదిహేను రోజుల్లో 187 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్. బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు,ఐపిఎస్ తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించే, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ వారిని, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు.రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు ఈరోజు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 187 (మేజర్స్-80 ,మైనర్స్-107) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్‌బి నగర్ %జూ ఝుఎజూ ాటటఱషెవ% (ఉమెన్ సేఫ్టీ ఆఫీసు)లో, కౌన్సిలర్స్ తో



వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల తేదీ 16 నుండి 31 తేదీ వరకు 217 పిర్యాదులు అందినాయి అని పోలీస్లు తెలిపారు.

# పుట్టినరోజు వేడుకలకు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, ఆగస్టు,07:**
గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ వరంగల్ జిల్లా నాయకులు, లెక్చరర్ తాళ్లపెల్లి శ్రావణి- కృష్ణ గౌడ్ ల పుత్రిక హిమనందిని గౌడ్ ప్రథమ పుట్టినరోజు వేడుక నర్సంపేట పట్టణం లోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగింది. ఈ పుట్టినరోజు వేడుకకు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై చిన్నారి హిమనందిని గౌడ్ ను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ వరంగల్ జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, నాయకులు గోడిశాల సంపత్ గౌడ్, గోడిశాల నారాయణ గౌడ్, రాంబాబు గౌడ్,శ్రవణ్ గౌడ్, కత్తి వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం రెండు గ్రూపులు కలవడానిని స్వాగతిస్తున్నము

**పిఆర్టియుతెలంగాణ జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి రాజు గౌడ్**

**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, ఆగస్టు, 07:**
గత కొంతకాలంగా రాష్ట్రము లో రెండు గ్రూప్ లుగా చలామణి అవుతున్న పి ఆర్ టి యుతెలంగాణఉపాధ్యాయ సంఘం ఇప్పటి నుండి కలిసి పనిచేయాలనుకోవడం చాలా మంచి శుభ పరిణామం. గాలీరెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగాచెన్నయ్య,రత్నాకర్ రెడ్డి ల తో ఏర్పాటు చేసిన కమిటీకి వరంగల్, జనగాం, ములుగు జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయినా మేము పూర్తి మద్దతు తెలుపుతున్నాము,ఈకార్యవర్గానికి ఉమ్మడి వరంగల్ నుండి ఎటువంటి మద్దత్తు లేదని కొంత మంది చేస్తున్న వార్తలు అవాస్తవం, వారికీ మా సంపూర్ణ మద్దతు తెలుపుతూ సంఘంఎ ిటిష్టతకోసంచెన్నయ్య, రత్నాకర్లనాయకత్వంలో ముందుకెళ్లి పెద్ద సంఘంగా ఆవిర్భవించుటకు కృషి చేస్తామని తెలపడవైన ది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి అర్షం సురేష్,జనగం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు వంకుడోతూ రవి,యాదయ్య ములుగు జిల్లా అధ్యక్షులు సారంగం మరియు జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్, బుర్ర మురళి, రాజయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టులో విషాద ఘటన

**తొవ్వ : 7 ఆగష్టు,ఎల్బీనగర్ ప్రతినిధి**



గుండెపోటుతో మృతి చెందిన న్యాయవాది పరస అనంత నాగేశ్వర్ రావు. మధ్యాహ్నం 2:15 గం.కు లాయర్స్, స్టాఫ్, క్లైంట్స్ ముందే కుప్పకూలిన నాగేశ్వర్ .విధుల్లో భాగంగా.. ఈరోజు హైదరాబాద్‌లోని హైకోర్టుకు వెళ్లిన అడ్వకేట్. కోర్టు ఆవరణలో కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తున్న సమయ ంలో గుండెపోటు రావడంతో కోర్టు ప్రాంగణంలోనే కుప్పకూలి పోయాడు.హుటాహుటినా ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా.. అప్పటికే ఆయన మృతి చెందాడు.నాగేశ్వరరావు అకాల మరణంతో.. ఆయన గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి.

# సుంకిశాలలో మెగా హెల్త్ క్యాంపు



**యాదాద్రి జిల్లాబీ వలిగొండ: తొవ్వ ప్రతినిధి: ఆగస్టు 7**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సుంకిశాల గ్రామంలో గురువారం రోజున గ్రామంలో 30 సంవత్సరాల పైబడిన వారికి ఎన్ సి డి హెల్త్ క్యాంపు ను పంచాయతీ సెక్రటరీ ఇక్కుర్తి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి బిపి, షుగర్ టెస్టులు నిర్వహించారు. వారికి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సుంకి శాల గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఇక్కుర్తి రమేష్ ఏఎన్ఎం సరూప ఆశ వర్కర్లు వరలక్ష్మి మమత,సుజాత అచ్చమ్మ ఉమా అంగన్వాడీ టీచర్ కలమ్మ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**తొవ్వ, కేసముద్రం, ఆగస్టు.07:**



కేసముద్రం మండల పద్మశాలి సంఘం భవనంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని అన్ని రాజకీయ పార్టీలు కూడా రాబోయే ఎలక్షన్లలో పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాముని కుమారస్వామి, కోశాధికారి బొద్దుల సురేందర్, కుల భాందవులు సామల నరసయ్య, బొద్దుల జనార్ధన్, గుల్లే పెల్లి రాజేష్ ,గుంటుక రాజేందర్,రాపాక కుమారస్వామి,ఆమంచి వెంకన్న,రుద్ర శ్రీకాంత్, అనుమాండ్ల సమ్మయ్య, మిడతనపెల్లి ప్రకాష్, చిట్యాల వీరన్న,మాధ కుమార్, రాజు దాసరి,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి:ఆగస్టు 7**

రామన్నపేట పట్టణ కేంద్రంలో గురువారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఇంద్రమ్మ రాజ్యం పేరిట ఆనాటి రోజులు గుర్తుకు వస్తుందని అన్నారు ఆకలి చావులు యూరియా కోసం రైతులు చెప్పులు లైన్లో పెట్టిన ఇంద్రమ్మ రాజ్యం తెలంగాణలో మళ్లీ రాజ్యమేలుతుందని అన్నారు నిరుద్యోగులను మోసం చేశారని ఎన్నికల తర్వాత హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు డైరెక్షన్ లోనే సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కారు సర్కార్ బీసీలను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోస్తున్నదని కావాలనే మొదటి నుంచి ఏదో ఒక దరఖాస్తు పెడుతూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద ఉండగానే ఇటీవల ఆర్డినెన్స్ తీసుకురాగా ఇప్పుడు ఆ ఆర్డినెన్స్ పక్కకు పడేసి రాజకీయ లబ్ధి కోసం బిల్లుల ఆమోదం పేరిట ఢిల్లీ టూర్ డ్రామాకు తెరతీయ్యడమే ప్రత్యక్ష తార్కారం అని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీపీ నీల దయాకర్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు ,గొరిగె నరసింహ, పున్న వెంకటేశం ,ఎండి ఆమీర్ ,మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య ,జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్ కే చాంద్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు మిర్యాల మల్లేశం బొడ్డు అల్లయ్య, కేస వీరస్వామి ,ఆవుల నరేందర్ ,ఎడ్ల రామ్ చంద్ర రెడ్డి ,ఎండి అజాజ్, బొడ్డుపల్లి రాజు, లవణం ఉపేందర్ ,పులిపలుపుల వీరస్వామి, ఎండి మోసబ్ నల్ల సైదులు ,బాసాని రాజు, నోముల లింగస్వామి ,కర్రి శీను, రెమిడాల వెంకన్న ,కుక్క సాయి ,వంగాల బాబు ,గట్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 11న చిట్యాల లో జరిగే పెన్షన్దారుల సదస్సును జయప్రదం చేయండి

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: ఆగస్టు 7**

రామన్నపేట మండలం లో గురువారం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మేడి శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు చేనేత కార్మికులకు కల్లుగీత కార్మికులకు 2000 పెన్షన్ను 4000 లకు పెంచుతామని, వికలాంగుల పెన్షన్ 6000కు పెంచుతానని. నరాలు చచ్చుబడి లేవలేనటువంటి వికలాంగులకు 15000 పెన్షన్ ఇస్తామని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు గడుస్తున్న వారి పెన్షన్ గురించి మాట్లాడడం లేదని గుర్తు చేశారు. చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 11వ తేదీన చిట్యాల మండలం బి.ఎన్.రెడ్డి ఫంక్షన్ హాల్ లో నకిరేకల్, మునుగోడు ఉభయ నియోజకవర్గాల సదస్సును ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ప్రతి గ్రామము నుండి కల్లుగీత కార్మికులు చేనేత కార్మికులు వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ పెన్షన్ సాధించుకునే ఉద్యమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ పెన్షన్ దారుల పెన్షన్ పెరిగేంతవరకు పద్మశ్రీ కృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ దారులకు ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పూర్తి బాధ్యత తీసుకొని అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈర్ల పెల్లి మల్లయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి నల్ల స్వామి మాదిగ, సీనియర్ నాయకులు మేడి శంకరయ్య మాదిగ, గ్యార కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ సింగపంగా నరసింహ మాదిగ కర్రే శ్రీను మంకాల శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టును ఆశ్రయించాలి

### ఢిల్లీలో విలేకరుల సమావేశంలో - మాజీ ఎంపీ, బారసా జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

### పాత రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కొనసాగించడానికె కాంగ్రెస్ హై డ్రామా.

**తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 07**



బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంపు చేయడంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలా చేయాలని మహబూబాబాద్ మాజీ ఎంపీ, బారసా జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత సీఎంను డిమాండ్ చేశారు. గురువారం న్యూఢిల్లీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్యసభ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, కె ఆర్ సురేష్ రెడ్డి లతో కలసి మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకుల మాటలు కొటలను దాటుతున్నాయని చేతలు మాత్రం గడప దాటడం లేదు అని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు కొరకు నామ మాత్రపు ధర్నాలు ఏర్పాటు చేసి అక్కడ కూడా గప్పాలు కొట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే చెల్లిందని పార్టీ తీరుపై అసహనం వ్యక్తం అదేవిధంగాపార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల కొరకు నిర్వహించిన ధర్నా లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే లు హాజరవకపోవడం కాంగ్రెస్ పార్టీకి బీసీ రిజర్వేషన్ల పైన ఎంత చిత్తశుద్ధి ఉన్నది అర్థం చేసుకోవాలని ప్రజలను కోరారు..?రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలనే ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ,అది ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వబోము అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే బనకచర్ల తో పాటు ఎలాంటి కార్యక్రమాన్నైనా అడ్డుకుంటామని హెచ్చరించారు.

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఉమా మురళి నాయక్



**తొవ్వ, కేసముద్రం, ఆగస్టు 07:**

మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ కుమారుడి ప్రథమ పుట్టినరోజు వేడుకలను కురవి మండల కేంద్రంలోని ఈశ్వర సాయి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేరకు పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగాపాల్గొన్న మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్, స్థానిక ఎమ్మెల్యే సతీమణి భూక్య ఉమా – మురళి నాయక్ చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారి వెంకన్న, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, పోలే పాక నాగరాజ్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తరాల అర్చన – వీరేష్ యాదవ్, దంపతులు. బాదావత్ పవన్, కళ్యాణ్,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు అజ్మీర రమేష్ నాయక్, యూత్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్,మహిళ టౌన్ పార్టీ అధ్యక్షులు ప్రభురాణి, జూకంటి కుమార్ స్వామి ఎండి రఫీ, గుల్లపల్లి రాజేష్, మమత, శ్రీకాంత్,ఇతరుదిలు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగేశ్వర్ రావు

**తొవ్వ,కేసముద్రం, ఆగస్టు 07:**



గురువారం న్యూ ఢిల్లీ లోని పార్లమెంట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని,టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తోకలిసి పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, సీనియర్ నాయకులు బండారుదయాకర్,నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ పోషకాలు ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి

**తొవ్వ,కేసముద్రం, ఆగస్టు 07 :**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం లోని అంగన్వాడి కేంద్రంలో గురువారం ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి,కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ పోషకాలని ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి వారం రోజులపాటు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తల్లి బిడ్డకు ముర్రు పాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి శిశువుకు రోగాలు దరిచేరవని సరైన అవగాహన లేని కారణంగా ముర్రు పాలు బిడ్డకు తాపించకపోవడంతో త్వరగా వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుందని బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. తల్లిపాలలో ఖనిజాలు, మాంసకృతులు, విటమిన్– ఏ సమృద్ధిగా ఉంటాయని పిల్లలకు అస్తమా మలబద్ధకం రాకుండా ఉంటాయని వివరించారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు అని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి మానసిక ఒత్తిడి రక్తస్రావం తగ్గుతుందని వివరించారు.పుట్టిన పిల్లలకు సరైన సమయం ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని తీసుకొని బాలల సంరక్షణ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బానోత్ జ్యోతి, సుజాత ,తిమ్మంపేట సబ్ సెంటర్ ఎంఎల్ హెచ్పి ప్రత్యూష , ఏఎన్ఎం యాకమ్మ, ఆయాలు రాధ, వెంకటమ్మ, ఆశా వర్కర్ శ్రీనమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలలు, అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో పలు రైళ్ల హల్టింగ్...గతంలో ఉన్న రైళ్లను పునరుద్ధరణ చేయాలి

### కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రణ్వీత్ సింగ్ ని కలిసిన ఎంపీ బలరాం నాయక్



**తొవ్వ,కేసముద్రం, ఆగస్టు07:**

గురువారం ఢిల్లీలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ నిమర్యాదపూర్వకంగా కలిసిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఎంపీ బలరాం నాయక్ ని కలిసి కేసముద్రం మండలం పలు రైళ్ల హల్టింగ్ మరియు గతంలో హోల్టింగ్ ఉన్న రైళ్లను పునరుద్ధరణ విషయం గురించి చర్చించారు.అనంతరం ఎంపీ బలరాం నాయక్ తో నాగేశ్వరావు,కలిసి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రణ్వీత్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసివినతిపత్రం అందజేశారు.గతంలో కేసముద్రం రైల్వేస్టేషన్లో హోల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్,పద్మావతి ఎక్స్ప్రెస్ (అప్),కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్,సాయినగర్ షిర్డీ అప్,సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్,మణుగూరు ఎక్స్ప్రెస్, మచిలీపట్నం ఎక్స్ప్రెస్ లను పునరుద్ధరించాలని కోరారు.అదే విధంగా ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగునంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళ్లు కేసముద్రంలో హోల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుందని ,రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని రైల్వే శాఖ సహాయ మంత్రినీ కోరారు.

## నాకు నువ్వు రక్ష నేను నీకు రక్ష మనందరం దేశానికి రక్ష



**తొవ్వ, నర్సింహులపేట. ఆగష్టు. 07**

నర్సింహులపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఉప మండల ప్రముఖ్ ఎరానాగి కుమారస్వామి ఆధ్వర్యంలో రక్షాబంధన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్, మున్నా గౌడ్, జంపాల శ్రీకాంత్, స్కూల్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా

**తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం, - పుట్టగానే బిడ్డకు తల్లిపాలు పట్టించాలి,**

**అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాలు - అంగన్వాడి సూపర్వైజర్ ఎం రమణ,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి ఆగస్టు 7,**

బిడ్డకు తల్లిపాలు మొదటి టీకా లాంటిది అని అంగన్వాడి సూపర్వైజర్ ఎం రమణ తెలిపారు, గురువారం మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బిడ్డకు తల్లిపాలు మొదటి టీకా లాంటిదని పుట్టగానే బిడ్డకు తల్లిపాలు పట్టివ్వటం చాలా మంచిదని అన్నారు. బిడ్డ దృఢంగా బలంగా ఉండాలంటే తల్లిపాల తోటే ఉంటారని అన్నారు. బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు సమృద్ధిగా తల్లిపాలు తాగితే ఏ రోగాలు దరి చేరని అన్నారు. బిడ్డ పుట్టిన గంటన్నరలోపే ముర్రుపాలు పట్టించాలని సూచించారు. ఉరుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని మెదడు చురుగ్గా పనిచేస్తూ పాపాయి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తల్లి ఆకుకూరలు కూరగాయలు ఆహారంలో తీసుకోవాలని అప్పుడే తల్లిదగ్గర బిడ్డకు సరిపోను పాలు ఉంటాయని అన్నారు. బిడ్డకు తల్లిపాలు సులభంగా జీర్ణమై చక్కటి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. బిడ్డ బాడీలోకి బ్యాక్టీరియా చదవడం తల్లిపాలు శక్తిగా వలయంగా రక్షణ కవచంగా ఏర్పడి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ దూదికట్ల సుజాత. ఉమా. అరుణ. భద్రకాళి. జ్యోతి. శ్రీలక్ష్మి. సుజాత. కవిత. వసంత. ఆశాలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి:ఆగస్టు 7**

జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని పద్మశాలి కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి కాలనీలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు నూలు దండలు , పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి మాట్లాడుతూ అద్భుతమైన వస్త్రాలను వేసే నేతన్నలు కనీస అవసరాలను కూడా తీర్చుకోలేని దీనస్థితిలో ఉన్నారని, వృత్తిని ప్రోత్సహించడానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతున్న సరైన సమయంలో అందరికీ అందడం లేదని, దీని మూలంగా అప్పుల కుంపటిలో మునిగిపోతున్నారని, జీఎస్టీ కారణంగా చేనేత వస్త్రాలకు సరైన ధర రావడంలేదని, చేనేత రంగంలో యువత ఆసక్తి తగ్గిపోయిందని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల జీవితాలలో వెలుగులు నింపాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి జియో టాక్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి త్రిఫ్ట్ ఫండ్ వర్తింపచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణ్, సిరిపురం మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ జిల్లా వెంకటేష్, నాయకులు సంగిశెట్టి



సుదర్శన్, మాజీ ఎంపిటిసి పున్న వెంకటేశం, మహేశ్వరం అశోక్, కొంగరి నరసింహ పంతులు,పాండు,భోగ సహదేవ్,అంబదాస్, చంద్రమోహన్,జెల్లా అశోక్, గంగుల మురళి, పెండం వేణు, రుద్ర గణేష్, రమేష్, బడుగు సదానందం పాల్గొన్నారు.

# అందరి సహకారంతోటే నులిపురుగుల నివారణ సాధ్యం

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత**



**తొవ్వ, నర్సింహులపేట, ఆగష్టు. 07**

ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలని, అందరి సహకారంతోనే నులిపురుగుల నివారణ సాధ్యమవుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు ,ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నులిపురుగుల నివారణ నరసింహుల పేట %డ% దంతాలపల్లి రెండు మండలాలలో 1 నుండి 19 సంవత్సరాలు వయసున్న 14,519 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇవ్వాలన్నారు .నులిపురుగులు ఉన్న పిల్లల్లో తరచుగా కడుపునొప్పి అని చెప్పడం, ఆకలి మందగించడం, చదువు పై శ్రద్ధ తగ్గడం, రక్తహీనత, బరువు తగ్గడం, ఎదుగుదల లేకపోవడం అనే లక్షణాలు కనిపిస్తాయని నులి పురుగులను తరిమేద్దాం – పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం వైద్యాధికారి కవిత అన్నారు. మండల అధికారులతోనే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయడం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్: సునీల్ రెడ్డి, ఎంపీడీవో :విజయ మేడం, ఎంపీఓ: అప్సర పాషా, ఎంఈఓ: శ్రీదేవి మేడం, నరసింహుల పేట మండల్ తహసిల్దార్ రమేష్ బాబు, ప్రిన్సిపాల్ ,స్కూల్ హెడ్మాస్టర్లు, హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ , సుజాత, గ్రామ కార్యదర్శిలు, ఐసిడిఎస్: సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, పల్లె దావకాన సిస్టర్లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగినది.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**పరకాల, ఆగస్టు 07,(**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు(ఆగస్టు1 నుండి7 వరకు) పురస్కరించుకొని ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ నాగారం సెక్టార్ లక్ష్మీపురం గ్రామంలో నాగారం సెక్టార్ సూపర్వైజర్ జె. రాణి ఆధ్వర్యంలో తల్లిపాల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిడ్డకు పుట్టగానే గంటలోపు ముర్రు పాలు పట్టించడం యొక్క ప్రాముఖ్యత , ముర్రుపాలు వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలు. ముర్రుపాలలో కొలెస్ట్రం అనే పదార్థం ఉంటుందని అవి తాగించడం వల్ల బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరిగి అనారోగ్యాలు కలగ కుండా ఆరోగ్యంగా ఉంటారని, శిశు మరణాలు జరగకుండా ఉంటాయని పుట్టిన గంటలోపే మురుపాలు తాగించాలని ఇతర పాలు తాగించ కూడదని, బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు తాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సారంగపాణి, ఉపాధ్యాయురాలు లత, అంగన్వాడీ టీచర్స్ స్రవంతి, సవిత ఏ ఎల్



## బిడ్డ పుట్టిన అర్ధగంటలోపే తల్లి పాలు పట్టించాలి



**తొవ్వ, నర్సింహులపేట. ఆగష్టు. 07**

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమ్య నరసింహులపేట మండలంలోని స్థానిక అంగన్వాడీ సెంటర్లో జరిగే తల్లిపాల వారోత్సవాలు చివరి రోజు సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అర్ధగంటలోపే తల్లిపాలు పట్టించాలని ఆపాలు బిడ్డకి అన్ని రకాల వ్యాధుల నుండి రక్షణ కవచముగా తోడ్పడునని వైద్యాధికారి రమ్య గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లల తల్లులకి, అంగన్వాడీ టీచర్లకి, వైద్య సిబ్బందికి, ఆయాలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లలిత, నిర్మల, స్రవంతి, రమ సిస్టర్ ప్రసన్నకుమారి తదితరులు పాల్గొనడం జరిగింది

## చిరంజీవిని ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి:ఆగస్టు 07,**

మడికొండ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో జరిగిన పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మనువరాలు (కూతురు కుమార్తె) చి. నామిరెడ్డి ఆధ్య నూతన ఫలపుష్ప వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రం రెడ్డి కాంగ్రెస్ నాయకులు.

Staffer: **ఇందిరమ్మ ఇల్లుతో**

## పేదవాడి ఇంటి కల నెరవేరింది

**పరకాల, ఆగస్టు 07:**

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో స్థానిక శాసనసభ్యులు రేవూరి. ప్రకాష్ రెడ్డి సహకారంతో ఎస్సీ కాలనీలో కోడెపాక. లావణ్య నాగరాజులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన పరకాల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొచ్చు కోమల, బొచ్చు జెమిని, బొమ్మకంటి చంద్రమౌళి, వార్డు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్షన్ల పెంపు హామీని అమలుచేయాలి మంద కృష్ణ మాదిగ

**హసన్ పర్తి, ఆగస్ట్-07**

వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్ పెంచాలన్న డిమాండ్‌తో హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి, మండలంలో వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సభ జరిగింది. ఎం.టి.ఆర్ గార్డెన్‌లో జరిగిన ఈ మహాసభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరై ప్రసంగించారు. తెలంగాణలో పెన్షన్లు పెంచకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. “ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే తెలంగాణలోనూ వికలాంగులకు రూ.6000, వృద్ధులు, వితంతువులకు రూ.4000, కండరాల క్షీణత, ఇతర తీవ్రమైన రోగులకు రూ.15000 పెన్షన్ ఇవ్వాలన్న హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలి” అన్నారు.ప్రభుత్వం మౌనంగా ఉంటే, ఆగస్ట్ 13న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో లక్షలాది మంది పాల్గొనబోయే మహాగర్జన సభ ద్వారా ప్రభుత్వం తలకిందులయ్యేలా చేస్తామన్నారు. పేదలకు న్యాయం జరగకపోతే, ప్రతిపక్షాలు కూడా బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సభకు వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూడల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఇతర ముఖ్యులుగా వైకె విశ్వనాథ్ మాదిగ, కందుకూరి సోమన్న మాదిగ, గద్దల సుకుమార్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ, ఆరేపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష. పరకాల సిఐ క్రాంతి కుమార్.

**పరకాల, ఆగస్టు 07,**



పరకాల పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామమైన సీతారాంపురం గ్రామానికి చెందిన పేర్వల రమేష్ కు ఒకరోజు జైలు శిక్షతోపాటు 500 రూపాయలు జరిమానా విధించినట్లు పరకాల సిఐ క్రాంతికుమార్ తెలిపారు. సిఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈనెల 3న డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేస్తుండగా మద్యం సేవించి పట్టు పడడంతో గురువారం కోర్టు కానిస్టేబుల్ కారంగుల నాగరాజు వారిని పరకాల స్పెషల్ సెకండ్ క్లాస్ జుడీసీఎల్ మెజిస్ట్రేట్ కొప్పుల శంకర్ ముందు ప్రవేశపెట్టడంతో మద్యం సేవించిన శంకర్ కు ఒకరోజు జైలు శిక్షతోపాటు 500 రూపాయల జరిమానా విధించడం జరిగిందని, అదేవిధంగా మద్యపానం సేవించిన 14 మందికి కూడా జరిమానా విధించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146